***DEPARTMENT OF NATIONAL SERVICE SCHEME***

**Name of the Program: National Voters' Day**

**Date of the Program: 25-01-2022**

**Place: Lakireddy Bali Reddy College of Engineering, Mylavaram**

**No. of Students Participated: 56**

**Brief Report of the Program:**

To mark National Voters' Day, the volunteers of LBRCE NSS unit took an oath to spread awareness among people on the significance of the right to vote. Dr.K.Appa Rao, Principal exhorted the students to understand the importance of the Right to Vote in improving the functioning of any democracy. Dr. B Siva Hari Prasad, NSS Program Officer expressed the hope that everyone would recognize the value of the vote and decide the future of the nation.

**Snapshots of the Program**




Dr.K.Appa Rao, Principal & NSS P.O Dr B Siva Hari Prasad initiated the rally on voter's day.




Dr.K.Appa Rao, Principal and Volunteers during the Oath of National Voters Day

ఈనాడు
epaper.eenadu.net

# ఓటు హక్కు వజ్రాయుధం

**నూజివీడు, న్యూస్‌టుడే:** ఓటరుగా నమోదు కావడానికి అర్హత గల ప్రతి ఒక్కరూ ముందు కొచ్చి వివరాలు తెలియజేయాలని సబ్‌కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి ఎం.హరనాథ్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం వంటిదని పేర్కొన్నారు. ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు రవికిరణసింగ్, నూజివీడు తహశీల్దారు ఎల్లారావు, స్థానిక పీజీ కేంద్ర అధ్యాపకులు రాజారత్నం, రాఘవరావు, పీజీ కేంద్ర విద్యార్థులు, గ్రామ రెవెన్యూ అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. తహశీల్దార్ రోహిణీదేవి, డీటీలు విజయ్, శ్రీహరి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామమూర్తి, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

☛ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపల్ ఇళ్ల రవి, ఉప ప్రిన్సిపల్ పి.రంగారావు, పీడీ మన్నే స్వామి పాల్గొన్నారు.



దేవరగుంట: మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు



కొటికలపూడిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న సర్పంచి నాగరాజు

లలో ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు.

Date : 26/01/2022 EditionName : ANDHRA PRADESH( KRISHNA ) PageNo :

**మైలవరం:** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని జిల్లా పరిషత్ సీఈఓ సూర్య ప్రకాశ రావు తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మైలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సూర్యప్రకాశరావు పాల్గొని మాట్లాడారు. యువత ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజంలో ఒక మంచి ప్రభుత్వం రావాలంటే మంచి వ్యక్తిని ఓటు ద్వారా ఎన్నుకోవాలని సూచించారు. ఓటరుగా తమ పేర్లను తహసీల్దారు కార్యాలయంలోగానీ మీసేవా కేంద్రంలో గానీ నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు కార్డులో తప్పొప్పులు ఉన్నా వెంటనే సరి చేయించుకోవాలని సూచించారు. ఓటు హక్కు విలువను వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్‌లు ఐదుగురిని శాలువలతో సత్కరించారు. తహసీల్దారు రోహిణీదేవి, తదితరులు పాల్గొన్నారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.అప్పారావు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి పి.అశోక్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు, ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి తమ అనుభవాలను పంచుకున్నారు.

**ఓటు హక్కును వినియోగించుకోవాలి..**

సాక్షి Wed, 26 January 2022
https://epaper.sakshi.co

**Dr. B Siva Hari Prasad**
**NSS Programme Officer**

**Dr.K.Appa Rao**
**Principal**